ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 193
బుధవారం 22 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు



దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం ▶2లో

## పిల్లల్ని రెచ్చగొట్టొద్దు.. నీట్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం: ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 21)
ఇంటర్నెట్‌డెస్క్: నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక్ ఘోర పాపమని, ఇలాంటివి మళ్లీ జరగకూడదని వ్యాఖ్యానించారు. బాధ్యులకు కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి లీక్‌లను నివారించడం జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. 'మంగళ్ మిలన్' పేరిట మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ప్రధాని మాట్లాడారు. ఆయన మాట్లాడిన అంశాలను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. "పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు ▶2లో

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది

వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందన్న నిమ్మల
నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని విమర్శ
ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు బాగుపడుతున్నాయని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు.2014-19 మధ్యకాలంలో పోలవరం పనులు వేగంగా జరిగి 72 శాతం మేర పూర్తయ్యాయని, అయితే జగన్ 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయవద్దని ఎంతమంది హెచ్చరించినా వినకుండా, 17 నెలల పాటు పనులను నిలిపివేశారని మండిపడ్డారు. దీని ఫలితంగానే 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్‌వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. ఆఖరికి పోలవరం నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు.ధ్వంసమైన జలవనరుల రంగాన్ని పునర్నిర్మించి పూర్వ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ ▶2లో

# నారా లోకేశ్ వచ్చిన తర్వాతే మాకు గుర్తింపు వచ్చింది...



మంగళగిరిలో ఇంటి పట్టాల లబ్ధిదారుల హర్షం
మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్
ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని లబ్ధిదారుల హర్షం
లోకేశ్ వచ్చిన తర్వాతే తమకు గుర్తింపు దక్కిందని స్థానికుల ఆనందం
దశాబ్దాల తమ నిరీక్షణకు తెరపడిందని లబ్ధిదారుల భావోద్వేగం
నియోజకవర్గ అభివృద్ధిపై లోకేశ్‌కు ప్రశంసలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామన్న హామీని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో ఆయన వందలాది మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందంటూ లబ్ధిదారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. లోకేశ్ వచ్చిన తర్వాతే తమకు ఓ గుర్తింపు లభించిందని పలువురు భావోద్వేగంతో తెలిపారు.గతంలో ఎన్నికల ప్రచార సమయంలోనూ, యువగళం పాదయాత్ర సందర్భంగానూ మంగళగిరిలో అర్హులైన పేదలందరికీ శాశ్వత గృహ హక్కు పట్టాలు అందిస్తానని లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలతో పాటు నూతన వస్త్రాలు అందించి, భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను, ఆనందాన్ని పంచుకున్నారు. ▶2లో

## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

యలమంచిలి నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో ఉన్న ఫణిగిరి కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. 'ఛలో పంచదార్ల' పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివచ్చి పంచదార్ల కొండలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్లు కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... పంచదార్ల కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి ▶2లో

## ఐదేళ్లలో జరిగిన భూ అక్రమాలపై చర్యలు: రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల(ఆర్ఎస్‌కే)ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప ఏ ఒక్కరికీ నష్టం చేయవని స్పష్టంచేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే.. వారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారన్నారు. కొన్ని రాజకీయ పార్టీల స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు.. ఒక నూతన సాంకేతిక విధానమని తెలిపారు. గొడ్డలి పార్టీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ▶2లో

## రైతుల సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ఎంపీలు పార్లమెంట్‌లో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల సోమవారం బహిరంగ లేఖ రాశారు. 'టన్ను రొయ్యల మేతపై పడిన అదనపు భారం రూ.30 వేలు కేంద్రం భరించేలా రాష్ట్రానికి రూ.100 కోట్ల కార్పస్‌ఫండ్‌ను మంజూరు చేయించాలి. రాష్ట్ర ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను సున్నాకు తగ్గించేలా ▶2లో

## మునికూడలి నమూనాతో మిగతా పుష్కర పంచాయతీలను తీర్చిదిద్దాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
మునికూడలి నమూనాతో మిగిలిన పుష్కర పంచాయతీలను తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మునికూడలిని మోడల్ పుష్కర పంచాయతీగా తీర్చిదిద్దేందుకు రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. వాటిని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ కృష్ణతేజ మునికూడలిలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ▶2లో

## ఆక్వా, పొగాకు రైతుల.. సమస్యలు పరిష్కరించండి

కేంద్ర మంత్రులకు కూటమి పార్టీల నేతల వినతి
సీఎం చంద్రబాబు రాసిన లేఖలు అందజేత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్, మత్స్యశాఖ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్‌లకు కూటమి పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు. ఆక్వా రంగాన్ని ఆదుకోవాలి.. సుంకాల సంక్షోభానికి తెరదించాలి.. అని కోరుతూ సీఎం చంద్రబాబు రాసిన లేఖలను కేంద్ర మంత్రులకు వేర్వేరుగా అందించారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మ, ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి రవికుమార్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు, తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు పురందేశ్వరి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బీద మస్తాన్‌రావు, మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్, ▶2లో

## లాజిస్టిక్స్ వ్యయం అంచనాకు ఎన్‌సీఏఈఆర్‌కు అనుమతి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 21)
రాష్ట్రంలో లాజిస్టిక్స్ వ్యయం అంచనాపై అధ్యయనం చేసేందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ సంస్థకు(ఎన్‌సీఏఈఆర్) అనుమతించినట్లు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. దీనికి నాలుగు నెలలు కాలపరిమితి నిర్దేశించినట్లు పేర్కొన్నారు. 'లాజిస్టిక్స్ వ్యయాన్ని సమగ్రంగా అంచనా వేసేందుకు ▶2లో

# నారా లోకేశ్ వచ్చిన తర్వాతే
# మాకు గుర్తింపు వచ్చింది...

లబ్ధిదారులు ఏమన్నారంటే.. 1. చల్లా భవాని (సలాం సెంటర్, తాడేపల్లి): గత 15 ఏళ్లుగా తాడేపల్లిలో ఉంటున్నాం. లోకేశ్ గారు ఇంటి పట్టాలు ఇస్తారని ఆశగా ఎదురుచూశాం. మొదట్లో కొంచెం అనుమానం ఉన్నా, మా ఆకాంక్షలను ఆయన నెరవేర్చారు. మాకు నూతన వస్త్రాలు బహూకరించి పట్టా అందించిన లోకేశ్ గారికి ధన్యవాదాలు.

2. తురకా శివగురవమ్మ (తాడేపల్లి): 20 ఏళ్లుగా ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నాం. పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని లోకేశ్ గారు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. చాలా సంతోషంగా ఉంది. మంగళగిరి నుంచి ఆయనే మళ్లీ మళ్లీ గెలవాలి.

3. షేక్ మోతి (ఉండవల్లి): మొదటి విడతలో పట్టా రాక బాధపడ్డాం. ఇప్పుడు రెండో విడతలో మంత్రి లోకేశ్ గారు మాకు పట్టా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. లోకేశ్ గారు మంగళగిరిని, రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ సారి నా ఓటు ఆయనకే.

4. ఎన్.హరినాథప్రసాదరావు, ప్రభావతి (పోలకంపాడు, తాడేపల్లి): గత పదేళ్లుగా పోలకంపాడులో ఉంటున్నాం. మాకు శాశ్వత పట్టా అందించి లోకేశ్ గారు ఎంతో మేలు చేశారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం. మళ్లీ ఇదే ప్రభుత్వం రావాలి.

5. ఫాతిమున్నీసా (ప్రకాష్ నగర్ క్వారీ): ఈ రోజు మాకు, మా కుమార్తెకు లోకేశ్ గారు శాశ్వత ఇంటి పట్టా ఇచ్చారు. ఇప్పటివరకు మాకు గుర్తింపు లేదు. లోకేశ్ గారు వచ్చాకే గుర్తింపు వచ్చింది. మళ్లీ తండ్రీకొడుకులు చంద్రబాబు గారు, లోకేశ్ గారే రావాలి.

6. తన్నీరు వెంకటేశ్వరరావు, బసవమ్మ (తాడేపల్లి): 40 ఏళ్లుగా తాడేపల్లిలో ప్రభుత్వ భూమిలో ఉంటున్నాం. గతంలో మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. నీరు, కరెంట్ లేక ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు లోకేశ్ గారు శాశ్వత పట్టా అందించి అన్నీ సమకూర్చారు.

7. మునిపల్లి బుజ్జి, సీత (డ్రైవర్ కాలనీ, ప్రకాష్ నగర్): 15 ఏళ్లుగా ప్రకాష్ నగర్‌లో ఉంటున్నాం. లోకేశ్ గారు ఎన్నికల ముందు మాట ఇచ్చారు, నిలబెట్టుకున్నారు. ఇంటికి పెద్ద కొడుకులా ఆదర్శంగా నిలిచారు. మేం ఆయన వెంటే ఉంటాం.

8. బాయిన సాయి కుమారి (నులకపేట): గత 40 ఏళ్లుగా నులకపేటలో ఉంటున్నాం. ఇంటి పట్టా లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాం. లోకేశ్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకుని శాశ్వత ఇంటి పట్టా అందించారు. ఆయనకు మా ధన్యవాదాలు.

9. షేక్ గౌసియా (తాడేపల్లి): 20 ఏళ్లుగా తాడేపల్లిలో ఉంటున్నా, మాకు గుర్తింపు లేదు. ఎవరు వచ్చి ఇల్లు కూలగొడతారోననే భయంతో బతికాం. లోకేశ్ గారు వచ్చి మాకు గుర్తింపు ఇచ్చారు. సొంత ఇంట్లో ఉంటున్నామనే భావన ఇప్పుడే కలిగింది.

10. షేక్ ఆయేషా బేగం, షేక్ బాజి బాబు (పద్మశాలీ బజారు, తాడేపల్లి): 20 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. గతంలో చాలా మంది హామీ ఇచ్చినా ఎవరూ నెరవేర్చలేదు. లోకేశ్ గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మంగళగిరి అభివృద్ధి చెందాలంటే ఆయనే మళ్లీ మళ్లీ రావాలి.

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది.

ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల్ని రెచ్చగొట్టొద్దు.. నీట్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం: ప్రధాని మోదీ

జరిగేలా విపక్షాలు సహకరించాలి. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉంది" అని ప్రధాని సూచించారు. "పిల్లలను రెచ్చగొట్టొద్దు. తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభం. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టం. వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

దేశంలో ప్రధాన పోటీ పరీక్షల్లో ఒకటైన నీట్ మేలో నిర్వహించగా.. పేపర్ లీక్ ఆరోపణలతో జూన్‌లో మళ్లీ పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. సీబీఎస్ఈ 12వ తరగతిలో ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలోనూ లోపాలు వెలుగుచూశాయి. అలాగే మరికొన్ని లీకేజీ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'చలో పార్లమెంటు' తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఢిల్లీ రణరంగాన్ని తలపించింది. ఈ నేపథ్యంలోనే మోదీ స్పందన వచ్చింది.

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది

నాటికి రాష్ట్రంలో 36 ప్రధాన ప్రాజెక్టులను ఏ స్థాయిలో పూర్తి చేస్తామనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## రైతుల సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాలి

ఒత్తిడి చేయాలి. రైతుల వద్ద పేరుకుపోయిన 230 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేయాలి. మొక్కజొన్న ఇతర పంటల గిట్టుబాటు ధరలకు వాస్తవ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని 100 శాతం కేంద్రమే భరించాలి. మామిడి పంటకు మద్దతుధర కల్పించి, కొనుగోళ్లపై భరోసా కల్పించాలి. ఉల్లి, టమాటా, ఇతర ఉద్యాన పంటలకు ధరల వ్యత్యాసం దృష్ట్యా కేంద్రం ప్రత్యేకనిధి ఏర్పాటు చేయాలి. వీటిపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి' అని షర్మిల విజ్ఞప్తి చేశారు .

## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

ఈ కొండలను దారుణంగా దోపిడీ చేస్తున్నారని, ఇది చిన్న చిన్న వ్యక్తులు చేస్తున్న అక్రమ మైనింగ్ కాదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నిత్యం సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి పెద్దలకు కళ్లు ఉంటే ఇక్కడ జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను వచ్చి చూడాలి. ఈ ధర్మ పోరాటం ప్రజా ఉద్యమంలా మారకముందే జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. పంచదార్ల కొండల దోపిడీపై తాము ప్రశ్నిస్తుంటే కూటమి నేతలు ఇందులో ఏదో కుట్ర దాగి ఉందని అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. పవిత్రమైన కొండలను దోచుకుంటున్న కూటమి నేతలకు ఆ దేవుడి పాపం తప్పక తగులుతుందని, శివుడు మూడో కన్ను తెరిస్తే ఏమవుతుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రేపటి కల్లా పంచదార్ల కొండపై మైనింగ్ వాహనాలు కనిపిస్తే అక్రమ మైనింగ్ ఆపే వరకు నడిరోడ్డుపైనే ధర్నాలు చేస్తామని, ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని బొత్స స్పష్టం చేశారు.

## మునికూడలి నమూనాతో మిగతా పుష్కర పంచాయతీలను తీర్చిదిద్దాలి

మంగళగిరి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న పవన్‌కల్యాణ్

భుజానికి శస్త్ర చికిత్స అనంతరం పవన్‌కల్యాణ్ తొలిసారి రాష్ట్రానికి చేరుకున్నారు. సోమవారం ఆయన గన్నవరం విమానాశ్రయానికి చేరుకోగా, పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. తర్వాత అక్కడి నుంచి బయలుదేరి మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.

మరో 2 వారాలు క్షేత్రస్థాయి పర్యటనలకు దూరం

ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ వైద్యుల సూచనతో మరో రెండు వారాల పాటు క్షేత్రస్థాయి పర్యటనలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వర్తించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి, రాజమహేంద్రవరం పుష్కరఘాట్ల సందర్శనకు ఉప ముఖ్యమంత్రి వెళ్లాల్సి ఉంది. శస్త్రచికిత్స చేసిన భుజానికి ఏమాత్రం అసౌకర్యం కలిగినా.. గాయం తిరగబెడుతుందని వైద్యులు పేర్కొన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే మరోసారి సరిచేయడం కష్టమవుతుందని, ఎడమ భుజానికి కూడా ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. వైద్యుల సలహా మేరకు క్షేత్రస్థాయి పర్యటనల షెడ్యూల్‌ను మార్చాలని క్యాంపు కార్యాలయం అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆక్వా, పొగాకు రైతుల.. సమస్యలు పరిష్కరించండి

పాకా సత్యనారాయణ తదితరులు.. కేంద్ర మంత్రులను కలిసిన బృందంలో ఉన్నారు. తమ విజ్ఞప్తుల పట్ల పీయూష్‌గోయల్, రాజీవ్‌రంజన్‌సింగ్‌లు సానుకూలంగా స్పందించినట్లు రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసవర్మ తెలిపారు. లక్షల మందికి జీవనాధారాలైన ఆక్వా, పొగాకు రంగాల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు.

## లాజిస్టిక్స్ వ్యయం అంచనాకు ఎన్‌సీఏఈఆర్‌కు అనుమతి

ఈ అధ్యయనం తోడ్పడుతుంది. ఇందుకోసం రూ.1.06 కోట్లు ఖర్చవుతుంది. లాజిస్టిక్స్ వ్యయాన్ని కచ్చితంగా అంచనా వేయడం ద్వారా వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతోంది' అని మంత్రి పేర్కొన్నారు.

## ఐదేళ్లలో జరిగిన భూ అక్రమాలపై చర్యలు: రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

తమ్మినేని భూ అక్రమాలతో పాటు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపైనా చర్యలు ఉంటాయన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

## ఏలూరు పేకాట కేసులో 10 మందికి జైలు, జరిమానా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

గతంలో పొదిలి మండలంలోని ఏలూరు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరం పై పొదిలి పోలీసులు దాడి నిర్వహించి రూ.3,50,500 నగదును స్వాధీనం చేసుకుని 10 మందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులను సోమవారం పొదిలి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి వి మంజుల ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు నిందితులందరికీ ఒక్కొక్కరికి రూ.300 జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిందని ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తెలిపారు.

## ఢిల్లీలో విద్యార్థులు, నిరుద్యోగుల పై పోలీసుల దమనకాండ దుర్మార్గమైన చర్య

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 21)

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన. విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు, యువతీ యువకులపై పోలీసులు విచక్షణ రహితంగా లాఠీచార్జి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఇది దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఓ ప్రకటనలో తెలిపారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనను బిజెపి ప్రభుత్వం కేంద్ర బలగాలతో అణిచివేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని, ఇది మానవ హక్కుల పై, ప్రజాస్వామ్యం పై దాడి అన్నారు. మోడీ పుష్కర కాలంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో 152 సార్లు పేపర్ లీకేజీ జరిగిందని, దాదాపు 7.5 కోట్ల మంది విద్యార్థులు, నిరుద్యోగులు బాధితులుగా మిగిలిపోయారని షేక్ సైదా తీవ్రంగా దుయ్యబట్టారు. నిరాశ, నిస్పృహులకు గురై వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఈ పాపానికి ప్రధాని మోడీ పరిహారం చెల్లించక తప్పదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సైదా అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని మోడీ విమర్శించడం తగదు. 56 సంవత్సరాల యువకుడు రాహుల్ గాంధీ అని వ్యంగ్యంగా విమర్శిస్తున్న మోడీ, 54 అంగుళాల ఛాతిగల ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ఎందుకు భయపడుతున్నారో ఈ దేశ ప్రజలకు చెప్పవలసిన నైతిక బాధ్యత మోడీకి ఉందని ఆయన అన్నారు. జన్ జెడ్ ఉద్యమంతో దేశం రగిలిపోక ముందే, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. లేనిపక్షంలో శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో సంభవించిన పరిస్థితులే భారతదేశంలో ఏర్పడే పరిస్థితి ఉందని షేక్ సైదా అన్నారు. నీట్ పరీక్షల పేపర్ లీకేజ్ వల్ల నిరాశనే స్పృహలకు గురై ఆత్మహత్య చేసుకున్న 20 మంది విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సైదా అన్నారు.

## మైదుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నూకల సత్యనారాయణ



### మైదుకూరు మహిళా మండల అధ్యక్షురాలిగా వంకదార వాసంతి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 21)



కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ సూచనల మేరకు పలువురుకు పదవులు కేటాయించారు. మంగళవారం మైదుకూరు అమ్మవారిశాలలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశప్రసాద్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం జరిపి కమిటీల నియామకం జరిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సెక్రటరీగా వనిపెంటకు చెందిన మురికి రాము, కోశాధికారిగా చీదేళ్ల వెంకటసుబ్బయ్యల నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో దరిశా శ్రీనివాసులు, పబ్బతి గోపాల్, బచ్చు సురేష్, కోట సంజీవరాయ గుప్తా, శంకురి వెంకటరమణ, నూకల సుబ్బరాయుడు, పసుపుల రాచయ్య, ధోనిపర్తివారప్ప, యల్లనూరు శివ చక్రవర్తి, కుప్పం కిషోర్, జొన్నగడ్డ సత్యనారాయణ, మహిళలు బచ్చు శ్రీదేవి, కర్మలపుటి జ్యోతి, లేపురి లక్ష్మి, కోటా చరిష్మా, తదితరులు పాల్గొన్నారు.



## అర్థవీడు మండల ఎంఈఓ1గా నియమితులైన వైవి రావుకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 21)

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వై వెంకటేశ్వరరావు, అర్థవీడు మండల ఎంఈఓ 1గా నియమితులైన సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం వై వెంకటేశ్వరరావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పదోన్నతి పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, ఎంఈవో వై వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఉజ్వల భవిష్యత్తుకై ఆకాంక్షించారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

22.07.26 బుధవారం


## అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 21)**

మీకోసం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంన పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ఓఆర్, అసైన్మెంట్స్, రీ సర్వే, పట్టాదారు పాస్ పుసకాల పంపిణీ పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. గ్రీవెన్స్ అర్జీల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టరేట్ నుంచి సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలను పంపించాలని ఆదేశించారు. భూముల రీ సర్వే ప్రక్రియను ఎన్ని మండలాలు పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన మండలాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆర్ఓఆర్ సమస్యల పైన దృష్టి సారించి పరిష్కరించాలని తెలిపారు. మీకోసం అర్జీల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన సర్క్యులర్ల పైనా డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ చెప్పారు. అర్జీదారులను కోర్టుకు వెళ్లాలని చెప్పటం కాకుండా రెవెన్యూ అధికారులే మరింత దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పురోగతి పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పిజిఆర్‌యస్‌కి సంబంధించి వచ్చిన ఆర్జీలను పరిశీలించి రెవిన్యూ, భూ సమస్యలు, ఫ్యామిలీ సంబంధిత సమస్యలు లాంటివి విడివిడిగా చేసి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా రోజుకు రెండు విషయాల మీద దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రీవెన్స్, భూ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## 'మై భారత్' సేవల పై యువతలో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)**

'మై భారత్' సేవలపై యువతలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. యువత పెద్ద సంఖ్యలో ఇందులో నమోదు అయ్యేలా చూడాలన్నారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ' మై భారత్ ' విభాగం ఏర్పాటు, దీనివలన యువతకు, సమాజానికి కలిగే ప్రయోజనాలను జిల్లా యూత్ ఆఫీసర్ నరసింహ కుమార్ వివరించారు. యూత్ క్లబ్స్ ఏర్పాటు, సామాజిక, స్వచ్ఛంద కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయటం, వివిధ సమకాలీన అంశాల పై అవగాహన కల్పన – పోటీలలో విజేతలకు ప్రధానమంత్రిని కలిసే అవకాశం కల్పించడం, జిల్లాలో ఉపాధికి ఉన్న అవకాశాలను వారికి తెలియజేయడం, ఫైనాన్షియల్ లిటరసీ పై






అవగాహన కల్పించడం, వివిధ రంగాలలో నిపుణులతో చర్చించే అవకాశం కల్పించడం వంటి అనేక విషయాలలో యువతకు తోడుగా ఉండేలా 'మై భారత్' కార్యక్రమాలను కేంద్ర యువజన వ్యవహారాల శాఖ చేపట్టిందన్నారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ ప్రకాశం జిల్లా యువత కూడా ఆయా విషయాలలో చురుకైన పాత్ర పోషించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. స్వతహాగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా 'మై భారత్' మొబైల్ యాప్‌ను 15–29 ఏళ్ల యువత కచ్చితంగా డౌన్లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో ఈ దిశగా పని చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ చిరంజీవి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో రేణుక, డిఆర్డిఏ పిడి నారాయణ, *(తరువాయి 4లో...)*

## ఎమ్మెల్యే కృషికి ఫలితం

### వెటర్నరీ కేంద్రాలకు సొంత భవనాలు

### భవనాల నిర్మాణానికి రూ.1.25 కోట్లు మంజూరు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 21)**

రైతన్న కష్టం తెలిసిన నేతలు అరుదు. అలాంటి కోవకు చెందిన నేత పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. తన నియోజకవర్గంలో పాడి రైతులు, పశు పోషకులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న ఇబ్బందిని ఆయన గుర్తించారు. కిరాయి భవనాల్లో, శిథిలావస్థలో నడుస్తున్న పశు వైద్యశాలలను చూసి చలించిపోయారు. వెంటనే క్షేత్రస్థాయి పరిస్థితులపై నివేదిక సిద్ధం చేయించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన శ్రమ ఫలించింది. నియోజకవర్గంలోని నాలుగు పశు వైద్య సంస్థలకు నూతన భవనాలు మంజూరవడంతో మూగజీవాల సంరక్షణలో నూతన అధ్యాయం ఆరంభం కానుంది.

**విన్నపం నుంచి ఉత్తర్వుల దాకా...**

జూలై 9న ఎమ్మెల్యే సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. పర్చూరు నియోజకవర్గంలో పశు వైద్య మౌలిక సదుపాయాల కొరతను వివరిస్తూ, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన పశు సంవర్ధక శాఖ, రాష్ట్ర ఆర్థిక శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు నిధులు కేటాయించింది.

**ఎక్కడెక్కడ ఎన్ని నిధులు...**

పర్చూరు ఏరియా వెటర్నరీ హాస్పిటల్ – రూ.35 లక్షలు. మార్టూరు మండలం కొనంకి వెటర్నరీ డిస్పెన్సరీ – రూ.30 లక్షలు.

యద్దనపూడి మండలం పునూరు వెటర్నరీ డిస్పెన్సరీ – రూ.30 లక్షలు. కారంచేడు వెటర్నరీ డిస్పెన్సరీ – రూ.30 లక్షలు. మొత్తం రూ.1.25 కోట్ల వ్యయంతో ఈ నాలుగు భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్ లాప్స్ కాకుండా, పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, నెలవారీ పురోగతి నివేదికలు పంపాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

**రైతుల్లో ఆనందం**

తరతరాలుగా వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్న పర్చూరు ప్రాంత రైతులకు ఈ నిర్ణయం వరంలా మారింది. సరైన వైద్య సదుపాయాలు లేక పశువులకు చికిత్స కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితికి ఇక తెరపడనుంది. సొంత భవనాలు అందుబాటులోకి వస్తే మెరుగైన సేవలు, అత్యవసర చికిత్సలు వేగంగా అందుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాడి రైతుల సంక్షేమమే నా ధ్యేయం : ఎమ్మెల్యే ఏలూరి

మూగజీవాలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం దోహదపడుతుంది. భవిష్యత్తులోనూ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.

## ముడి పొగాకు పై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రులు, ఎంపీల వినతి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 21)**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ని పార్లమెంట్‌లో కలిసి ముడి పొగాకు (హెచ్ఎస్ఎన్ 2401) పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (హెచ్ఎస్ఎన్ 2401) కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఖీజుఎ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీరావు, తదితరులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంపై డ్రోన్ నిఘా అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

మద్యం సేవించినా...పేకాట ఆడినా తప్పని చర్యలు

కాలేజీలు, పాఠశాలల వద్ద ర్యాగింగ్ పై ప్రత్యేక నిఘా



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 21)

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు యర్రగొండపాలెం పోలీసులు డ్రోన్ నిఘాను ముమ్మరం చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలపై డ్రోన్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట నిర్వహించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే కాలేజీలు, పాఠశాలల పరిసరాల్లో ర్యాగింగ్, విద్యార్థుల మధ్య గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం ఎస్ఐ ఎం దేవకుమార్ మాట్లాడుతూ డ్రోన్ నిఘా ద్వారా అసాంఘిక కార్యకలాపాలను సమర్థంగా నియంత్రించడమే లక్ష్యమన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## ఎస్ ఎండి రఫీకి దక్కిన తెలుగు భాషా సేవ పురస్కారం




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 21)

అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య, విశాఖపట్నం ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు కళామందిరంలో జరిగిన తెలుగు సాంస్కృతిక మహోత్సవం 2026లో తర్లుపాడుకు చెందిన ఉపాధ్యాయుడు ఎస్ ఎండి రఫీ కి తెలుగు భాషా సేవా పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా రఫీ తెలుగు భాషా వికాసం-కవితోద్యమాలు అన్న అంశం పై ప్రసంగించారు.

# ముడి పొగాకు పై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి



## రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు కై 30వ తేదీ కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

రవాణా కార్మికుల సంక్షేమ బోర్డుకై 30వ తేదీ కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుంచి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు గారితో ఆటో సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా కార్మికుల తోటి ఆడుకుంటున్నాయని చెప్పి తెలిపారు. ఇటీవల కాలంలో డీజిల్ పెట్రోల్ చార్జీలు నాలుగుసార్లు పెరగటం ఆటో కార్మికుల మీద దాడి చేయడమైనది అని తెలిపారు. వెంటనే పెంచిన డీజిల్ పెట్రోల్ చార్జీలను విరమించుకోవాలని చెప్పి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలానే రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఒంగోలు నగరం, ప్రకాశం జిల్లాలో ఆటో స్టాండ్ కి పెద్ద ఎత్తున పోరాడుతున్న పరిస్థితి పడింది అని చెప్పి ట్రాఫిక్ అధికారులకు విన్నవించారు. ట్రాఫిక్ అధికారులు చదవతో అద్దంకి బస్టాండ్, నెల్లూరు బస్టాండ్, తదితర ప్రాంతాల్లో హాస్టల్, ఆటో స్టాండ్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నిరుద్యోగ సమస్య పెరగటంతో ఆటో కార్మికులు విపరీతంగా పెరుగుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జూలై 30వ తేదీ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంక సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, మహేష్, ప్రసాద్, బసవరాజు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'మై భారత్' సేవల పై యువతలో విస్తృత అవగాహన కల్పించాలి




జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్‌డిఎం రమేష్, స్టెప్ సీఈవో అర్జున్ నాయక్, జిల్లా నైపుణ్య అధికారి రవితేజ, ఉపాధి కల్పన ఇన్‌ఛార్జి అధికారి ఇందిరా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోసోల్ కంపెనీ అధునాతన డ్రోన్‌ను ఉలవపాడు పోలీస్ స్టేషన్‌కు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 21)

ఇండోసోల్ కంపెనీ వారు రూ.1,80,000 విలువైన డ్రోన్ ను మంగళవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్‌కు కందుకూరు డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఉలవపాడు ఎస్ఐకి కందుకూరు డిఎస్పీ కార్యాలయం నందు ఇండోసోల్ డీజీఎం రంగారెడ్డి, పిఆర్ఓ లక్ష్మీనాద్ రెడ్డిలు అందజేశారు. బహిరంగ ప్రదేశాల్లో పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే డ్రోన్ ద్వారా నిఘా పెట్టి అరికట్టవచ్చని, తిరునాళ్ళు, ఉత్సవాలలో వ్యక్తుల కదలికల పై నిఘా పెట్టవచ్చని, జాతీయ రహదారి మీద ట్రాఫిక్ చిక్కులు తప్పించవచ్చని, ఇంకా పలు ఉపయోగాలు ఉన్నాయని డిఎస్పీ తెలిపారు. డ్రోన్ సుమారు 5 కిలోమీటర్ల పాటు కవర్ చేస్తుందని తెలియజేశారు. దూరం నుంచి వీడియోలు, ఫోటోలు తీయవచ్చని, అడవులలో, దట్టమైన చెట్ల మధ్య మనుషుల కదలికలు గుర్తించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ భాషా, సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థుల పై లాఠీ చార్జీని ఖండించండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఢిల్లీ నగరంలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పై మోడీ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా టియర్ గ్యాస్, భాష్ప వాయువు ఉపయోగిస్తూ, అత్యంత దారుణంగా లాఠి ఛార్జి చేసి, అరెస్టు చేయడాన్ని భారత సమాజం ఖండించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్‌లు కోరారు. మంగళవారం ఒంగోలు నగరంలోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వద్ద విద్యార్థులతో కలిసి నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రాజశేఖర్, జగదీష్‌లు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కేంద్ర బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి విద్యార్థులను, యువతను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 155 సార్లు ప్రశ్నపత్రాలను లీక్ చేసిందన్నారు. దీనివల్ల దేశవ్యాప్తంగా 7.5 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారన్నారు.దీనికి నైతిక బాధ్యత ఇస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పై అత్యంత కఠినంగా లాఠీఛార్జి చేసి అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ప్రభుత్వాలని ప్రశ్నిస్తా ఉంటే భారత ప్రధాని కనీసం నోరు విప్పక పోవటం ఆశ్చర్యకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ప్రముఖ పర్యావరణ వేత్త సోనం వాంగ్ చుక్ గత 23 రోజుల నుంచి ఢిల్లీ నగరంలోని జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడుతుంటే, ఆయన దీక్షను భగ్నం చేసి, ఆయనను బలవంతంగా అరెస్టు చేయటం సిగ్గుచేటు చర్య అని అన్నారు. ఇప్పటికైనా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులతో చర్చలు జరిపి, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని రాజీనామా చేయించి, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని, లేదంటే యువత తలుచుకుంటే ప్రభుత్వాన్ని కూల్చి వేయగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు సిహెచ్ సిసింద్రీ బాబు, నగర నాయకుడు సచిన్, విద్యార్థి యువజన జేఏసీ నాయకులు రాజీవ్, మరియబాబు, బెంజిమెన్, అశోక్, యూనివర్సిటీ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన సాయి నామ సప్తాహం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 21)

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో మంగళవారం సాయిబాబా అఖండ సాయి నామ సప్తాహం, గురుపౌర్ణమి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయి నాథుని కి అభిషేకాలు, అలంకరణలు, కాగడ హారతి కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అఖండ జ్యోతి ప్రజ్వలన సానికొమ్ము రంగనాయకులు రెడ్డి, పద్మావతి దంపతులు నిర్వహించారు. గోపూజ కార్యక్రమం సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు నిర్వహించారు. ధుని పూజలు దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, పరమేశ్వరీ దంపతులు నిర్వహించారు. సాయి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పట్టణంలో భిక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కుందురు తిరుపతి రెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులు రెడ్డి , కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు , సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నార్లపాటి సాంబశివరావు, వీసి రామశాస్త్రి,తంగుటూరి గోవిందరావు, సింగరాజు మాలకొండేశ్వరరావు,శ్రీ రాం మురళి , జాయింట్ సెక్రటరీ సానికొమ్ము తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు రాచమడుగు సంజీవయ్య, ఒంటేరు పెద్దన్న, మునగా ప్రసాదు, బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, గాదంశెట్టి ప్రసాదు, హనుమంతరావు,పాల్వాది జయరాం, జగదీష్, మల్లి కార్జునరావు, సుబ్రహ్మణ్యం, పల్లా మాలకొండ్రాయుడు, పైడిమర్రి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జులై 30 ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన జరుగు ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిఐటియు మార్కాపురం జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా వెంకటేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కమిషనర్ జి ఆంజనేయులుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల పనిచేస్తున్న లక్షలాది మంది కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న ఉత్తర్వులను అమలు చేయడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరుతూ ఈనెల 30వ తేదీన మార్కాపురం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి కోటేశ్వరరావు, నగర పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె వి నరసింహం, నాగేంద్రమ్మ, జార్జి, యోహాను, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యావేత్త, వైద్యుడు సానపరెడ్డి గోపాల్ రెడ్డి 4వ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 21)

కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యావేత్త, వైద్యుడు దివంగత సానపరెడ్డి గోపాల్ రెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, సెక్రటరీ బ్రహ్మయ్య, ట్రెజరర్ గంగన్న, కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిని వెలిగించి, గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కడప జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో సానపరెడ్డి గోపాల్ రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారని పలువురు కొనియాడారు. కేవలం విద్యాబోధనే కాకుండా, ఉచిత వైద్య సేవల ద్వారా నిరుపేదలకు సేవ చేస్తూ సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవించారని గుర్తుచేసుకున్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన కుమారులు సానపరెడ్డి రామగోపాల్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి మరియు కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. రుచికరమైన భోజన వితరణ: వర్ధంతి సందర్భంగా పెన్షనర్స్ కార్యాలయంలో విచ్చేసిన పలువురికి రుచికరమైన భోజన సదుపాయం కల్పించారు. తండ్రి జ్ఞాపకార్థం సమాజ సేవలో ముందుంటున్న గోపాల్ రెడ్డి కుమారులు రామగోపాల్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డిలను పెన్షనర్స్ సంఘ కార్యవర్గ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఉచిత గొడుగుల పంపిణీ : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, బద్వేల్ పట్టణంతో పాటు భోవిల్లవారిపల్లె స్వగృహంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న దాదాపు 1,000 మందికి క్వాలిటీ గొడుగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ మునెయ్య, పారిశ్రామికవేత్తలు సానపరెడ్డి రామగోపాల్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పెన్షనర్స్ సంఘం పెద్దలు, బద్వేల్ పట్టణ, జిల్లా స్థాయికి చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు విశేషంగా పాల్గొని సానపరెడ్డి గోపాల్‌రెడ్డి సేవలను స్మరించుకున్నారు.







# జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలి

## మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు వినతి



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 21)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో నంబర్ 396ను తక్షణమే రద్దు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కడప జిల్లాకు చెందిన డాక్యుమెంట్ స్టాంపు రైటర్లు, వెండర్లు ఘనంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 396 అమలులోకి రావడం వల్ల తమ వృత్తిపరమైన అవకాశాలు దెబ్బతింటున్నాయని, దీనివల్ల తమ పై, తమ కుటుంబాల పై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని, ఐతే ఈ జీవో వల్ల తమ జీవనోపాధి పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు వివరించారు. కావున ఈ విషయాన్ని ప్రభుత్వం వద్ద లేవనెత్తి, జీవో 396 ను వెంటనే రద్దు చేయించేలా అసెంబ్లీలో ప్రతిపాదించి, తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రయోజనాలు, వృత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చొరవ చూపుతానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సుధీర్, శ్రీనివాసులు, రవిబాబు, రామిశెట్టి రాము, ప్రసాద్, శామ్యూల్, శ్రీనివాసులురెడ్డి, రఫీ, ఓబుల్‌రెడ్డి, తదితర స్టాంపు రైటర్లు, వెండర్లు ఉన్నారు.

# మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో నందు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో ఎలినినో ప్రభావంతో ఆశించినంత వర్షాలు ఉండవు కనుక రైతులందరూ తక్కువ కాల పరిమితి మరియు వర్షాధార పంటలు మాత్రమే సాగు చేసుకుంటే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సీజన్లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారి పంటకు బీమా రైతు వాటా వారే చెల్లించాలని తెలిపారు. ఈ ఖరీఫ్ 2026 సీజన్లో, వరి,కంది, సజ్జ ,మినుము, నువ్వులు ఎండు మిరప మొదలైన పంటలకు పంటల బీమా పథకం క్రింద వర్తిస్తాయని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద కంది, సజ్జ, మినుము, నువ్వు, మిరప పంటలకు 31జూలై 2026 వ తేదీ వరకు వరి పంటకు 15 ఆగస్టు 2026 వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. రైతులు వారి యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, పంట ధ్రువీకరణ పత్రము, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్, మొదలైనవి వివరాలు తీసుకొని మీ దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ నందు పంట బీమా నమోదును రైతులే స్వతహగా చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంటల బీమా రైతు వాటా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని అయన కోరారు. వరి పంటకి ఎకరాకి 860 రూపాయలు, కంది పంట ఎకరాకి 430 రూపాయలు, సజ్జ పంట ఎకరాకి 156 రూపాయలు, మినుములు ఎకరానికి రూ.205, నువ్వులు ఎకరానికి రూ.180, ఎండుమిర పంట ఎకరాకి రూ.4,500 రైతు వాటా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. అలాగే రైతులు ఎవరి దగ్గరైనా పొలంను కౌలుకు తీసుకొని ఉంటే తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రంని గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హోం మంత్రి అనిత పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల పై ఒంగోలులో ఆగ్రహించిన మాదిగ సంఘాలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

హోంమంత్రి వంగలపూడి అనితని ఉద్దేశించి వైసీపీ నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల ప్రకాశం జిల్లా దళిత, మాదిగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి . మహాజన సోషలిస్ట్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సొట్ట నరేంద్ర బాబు మాదిగ మీడియాతో మాట్లాడుతూ ఒక దళిత మహిళా నేత పట్ల అంబటి ఉపయోగించిన పదజాలం, వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు తక్షణమే తన తప్పును సరిదిద్దుకొని దళిత, మాదిగ మహిళలకు, యావత్ తెలుగు సమాజానికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంబటి క్షమాపణ చెప్పకపోతే, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జోక్యం చేసుకొని ఆయన చేత క్షమాపణ చెప్పించాలని కోరారు. అలా జరగని పక్షంలో, భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి గాని, అంబటి రాంబాబు గాని రాష్ట్రంలో ఎక్కడ పోటీ చేసినా, ఎంఆర్‌పిఎస్, మాదిగ సామాజిక వర్గం ఏకతాటి పై నిలబడి వారిని ఓడిస్తుందని నరేంద్ర బాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అలాగే, ప్రజాస్వామ్యబద్ధంగా తాము చేస్తున్న నిరసనలను, దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలను అడ్డుకుంటున్న పోలీసుల తీరును ఆయన తప్పుబట్టారు. స్వయంగా పోలీసు శాఖకు బాస్ అయిన హోంమంత్రినే అవమానిస్తుంటే పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయకపోగా, నిరసనకారులను అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జాలిజగి నరసింహ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి తోరేటి ఆనంద్ మాదిగ, ఒంగోలు పట్టణ టౌన్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గుంటూరి ప్రభుదాస్ మాదిగ, ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జ్ తిరివిధి బాబు మాదిగ, కనుమూరి సుబ్బారావు మాదిగ, ఒంగోలు మండలం రూరల్ ఇంచార్జి, అద్దంకి పూనూరి నరేంద్రబాబు మాదిగ, బడిపాటి ప్రసాద్ మాదిగ, మెత్తల్ రవి మాదిగ, గద్దె మరిదాస్ మాదిగ, గద్దె యాకోబు, తదిరులు పాల్గొన్నారు.

# ఉప్పలదిన్నె, రావలకొల్లు గ్రామాలలో పొలం పిలుస్తుంది

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 21)




మండలంలోని రావులకొల్లు, ఉప్పలదిన్నె గ్రామాలలో వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ రాబోయే 2026–27 సీజన్లో యూరియా, డిఏపి ఎరువుల విక్రయాలు గురించి ప్రత్యేక ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎలా కొనుగోలు, విక్రయాలు చేయాలో మండల వ్యవసాయ అధికారి వివరించారు. ముందుగా గ్రామ వ్యవసాయ సిబ్బంది వారి సచివాలయం పరిధిలోని సాగు చేయు రైతులను ప్రత్యేకమైన ఏపిఏఐఎంఎస్ యాప్‌లో రిజిస్టర్ చేసి పొందుపరచాలి. యూరియా, డిఏపి ఎరువులను పారదర్శకంగా పొలం వున్న రైతులందరికీ వారి ఆధార్ నెంబర్తో అనుసంధానం అయిన పొలానికి ఎరువులను సచివాలయం, రిటైల్ ఎరువుల షాపుల ద్వారా విక్రయించబడునని తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులు ఇబ్బంది పడకుండా కృత్రిమ కొరత లేకుండా, ఎరువుల పక్కదారి మళ్లింపు నివారణకు, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ తరలింపు, కౌలు రైతులకు నష్టం కలగకుండా ఉండటాని, యూరియా, డిఏపి అవసరానికి మించి వాడకం తగ్గించడానికి ఈ విధానాన్ని ఏర్పాటు చేసారని మండల వ్యవసాయధికారి తెలియజేసారు. ఎల్‌నినో ప్రభావం వలన వర్షాలు తగ్గడం వలన తక్కువ కాల పరిమితి గల పంటలు వేసుకోవాలని, పంట మార్పిడి చేసుకొని సజ్జ, జొన్న, కొర్ర, రాగి మొదలగు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఏపి ఎయిమ్స్ యాప్ లో రైతు నమోదు చేసుకొని యూనిక్యూ నెంబర్ తీసుకొని నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఖరీఫ్ 2026 సీజన్ కి సమబంధించి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పంట రుణాలు పొందని రైతులు వాతావరణ ఆదారిత పంటలకు మీ దగ్గరిలోని మీ సేవా కేంద్రాలలో ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం సమర్పించి బీమా చేయించుకోవాలన్నారు. తద్వారా రాబోయే రోజుల్లో పంట నష్టం లేదా ఎండిపోయిన నష్ట పరిహారం వస్తుంది అని, కావున రైతులు జులై 31 లోపల ప్రకాశం జిల్లాలో ఐసీఐ సీఐ లంబార్డ్ కంపెనీకి ప్రీమియం చెల్లించాలని, ఒక ఎకరానికి కందికి రూ.430, సజ్జ రూ.156, ఎర్ర మిరప రూ.4,500, మినుములు రూ.205, నువ్వులు రూ.150 ప్రీమియం చెల్లించి జులై 31 లోపల పంటల చేసుకొని, తదుపరి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పశువైద్యధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు7% వడ్డీతో 2లక్షల వరకు రుణాలు పొందవచ్చునని, ఇతర సబ్సిడీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగరాజు, బత్తుల హరి, రెండు గ్రామాల వ్యవసాయ సిబ్బంది ఏ నాగమల్లేశ్వరరెడ్డి, షేక్ ఇమ్రాన్, నజీర్, పశు వైద్య సహాయకురాలు షేక్ మొబీనా, ఉప్పలదిన్నె గ్రామ డెవలప్మెంట్ అధికారి షేక్ అబ్దుల్ బారి, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, రెండు గ్రామాల గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటనేది దోపిడీకి ద్వారాలు తెరవడమే

## డాక్యుమెంట్ రైటర్లకు మాజీ ఎమ్మెల్యే అన్నా సంఘీభావం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 21)

రాష్ట్రంలో డాక్యుమెంట్ రైటర్ల కడుపు కొట్టి, పిపిపి విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దోపిడీకి ద్వారాలు తెరవడమేనని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నారు. రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధుల్లో డాక్యుమెంట్ రైటర్ల జీవితాల్లో అశనిపాతంలా సేవా కేంద్రాలు ఏర్పాటు నిర్ణయాన్ని తీసుకొని జీవో విడుదల చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన పెల్లుబికింది. డాక్యుమెంట్ రైటర్లు రెండు రోజులుగా పెన్ డౌన్ నిరసన చేస్తున్నారు. పొదిలిలో మంగళవారం అన్నా రాంబాబు డాక్యుమెంట్ రైటర్లకు సంఘీభావం ప్రకటించి, వారి నిరసన శిబిరంలో మాట్లాడారు. వైద్యం, విద్య వంటి సేవల దగ్గర నుంచి ప్రతిదీ ప్రయివేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తెగ ఆరాటపడుతుందని, చివరకు ప్రభుత్వాన్ని కూడా పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి, జీవోను ఉపసంహరించుకొని డాక్యుమెంట్ రైటర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నేడే టీడీపీ నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశం

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 21)

బాపట్ల జిల్లా మార్టూరు ఇసుకదర్శి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం నందు బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని క్యాంపు కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు,పార్లమెంట్, నియోజకవర్గ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సభ్యులు, దేవదాయ కమిటీ సభ్యులు, సాగునీటి సంఘాల సభ్యులు, సొసైటీ కమిటీ సభ్యులు, ముఖ్య నేతలు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

# విజయవాడలో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ని కలిసిన జనసేన నాయకుడు షేక్ జహీర్







(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జులై 21)

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ని, మండల జనసేన నాయకుడు షేక్ హల్చల్ జహీర్, గ్రామపెద్ద జి అశోక్ కుమార్, గ్రామ ప్రజలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. పొదిలి మండలంలోని దళితుల శ్మశానవాటిక భూమికి సంబంధించిన సమస్య, భూ ఆక్రమణలు, బాధిత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణమే విచారణ చేపట్టి సంబంధిత అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శామ్యూల్ జవహర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సమస్య పై సమగ్ర విచారణ జరిపించి చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద జి అశోక్‌కుమార్, గ్రామ ప్రజలు, బాధిత కుటుంబాల సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండార్లు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 21)

కందుకూరు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండార్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మంగళవారం కలిశారు. రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖను ప్రైవేటీకరణ చెయ్యాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, జీవో నెంబర్ 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ తమ పోరాటానికి మద్దతు తెలపాలని నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో కోకా రంగారావు, వరికూటి శివరాం, బక్కమంతల నరసింహం, పూరిమిట్ల రవి, తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం

**ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఎల్ఓసిలు మంజూరు**

**ముగ్గురుకి రూ.2,62,390**



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 21)

నియోజకవర్గంలోని ముగ్గురు నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం మంజూరైంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కార్యాలయం ఈ మేరకు ఎల్‌వోసీలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) జారీ చేసింది. యద్దనపూడి మండలం సురవరపు పల్లి గ్రామానికి చెందిన మండలపు సుబ్బయమ్మకు నరసరావుపేటలోని వేంకటేశ్వర నర్సింగ్ హోమ్‌లో చికిత్స నిమిత్తం రూ.49,319లు మంజూరు చేశారు. మార్టూరు మండలం లక్కవరం చెందిన మైలపాటి వెంకటశివయ్యకు రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం గుంటూరులోని సుహా హాస్పిటల్స్‌లో చికిత్స కోసం రూ.60,483లు మంజూరయ్యాయి. అలాగే ఇంకొల్లు మండలం వంకాయలపాడుకు చెందిన వంకాయలపాటి సన్నీకి రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కాగా గుంటూరులోని సమత హాస్పిటల్స్‌లో చికిత్స నిమిత్తం అత్యధికంగా రూ.1,52,588లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియోజకవర్గంలో నిరుపేద రోగులకు అత్యవసర వైద్యసాయం అందించడంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

# రైతాంగ సంక్షేమమే ధ్యేయం.. ప్రతి ఎకరాకూ సాగునీరు

**బ్రహ్మం సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు, మిట్టమానుపల్లె చెరువుకు సాగునీటి విడుదల**

**లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి**







(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 21)

రైతు సంక్షేమమే ధ్యేయంగా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి నియోజకవర్గాన్ని సుభిక్షం చేయడమే లక్ష్యంగా మైదుకూరు నియోజకవర్గంలో సాగునీటి విడుదల కార్యక్రమాలు ఉత్సాహపూరిత వాతావరణంలో అట్టహాసంగా సాగాయి. రైతులకు సకాలంలో సరిపడా సాగునీరు అందించి పంట పొలాలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందడుగు వేశారు.

**బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదల**

బ్రహ్మంగారిమఠంలోని ప్రసిద్ధ బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నుండి లెఫ్ట్ కెనాల్‌కు సాగునీటిని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు, బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణ రెడ్డి కలిసి లాంఛనంగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలువ ద్వారా పరవళ్లు తొక్కుతున్న నీటిని చూసి రైతాంగం తీవ్ర ఆనందం వ్యక్తం చేసింది.

**ఎస్ఆర్-2 డ్యామ్ నుండి మిట్టమానుపల్లె చెరువుకు...**

అనంతరం, మైదుకూరు మండలం లేక్కలవారిపల్లె సరిహద్దుల్లో ఉన్న ఎస్ఆర్ 2 డ్యామ్ వద్దకు చేరుకున్న నాయకులు, అధికారులు అక్కడ ఉన్న ప్రధాన గేట్ల నుండి మిట్టమానుపల్లె చెరువుకు సాగునీటిని విడుదల చేశారు. చెరువులన్నీ జలకళ సంతరించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరిగి, సమీప గ్రామాల తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

**ప్రతి ఎకరాకూ నీరందేలా చూడాలి**

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఎకరాకూ సాగునీరు - ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు అనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపడుతున్నాం. చివరి ఆయకట్టు వరకు నీరు సజావుగా అందేలా తెలుగు గంగా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. నీటి పంపిణీలో రైతులకు ఎలాంటి చిన్న ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో తెలుగు గంగా ప్రాజెక్టు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాగునీటి విడుదలతో ఈ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

# శ్రీగిరిలో అభయాంజనేయ స్వామివారి ఆగమన ఆరాధనోత్సవాలకు శ్రీకారం

**భక్తులచే 108 సార్లు చాలీసా పారాయణ**

**నేత్ర పర్వంగా శ్రీవారి ఊంజల సేవ**

**అలరించిన వినోద్ కుమార్ గాత్ర కచేరి**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

శ్రీగిరి క్షేత్ర పాలకుడు అభయాంజనేయ స్వామివారి ఆగమన ఆరాధనోత్సవాలు మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి వారికి విశేష అర్చన అభిషేకం, భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీవారి ఊంజల సేవ నేత్ర పర్వంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు మధుర గాయకులు వి వి ఎస్ వినోద్ కుమార్ గాత్ర కచేరీ భక్తులకు వీనుల విందు చేసింది, హనుమత్సంబంధమైన పలు కీర్తనలను వినోద్ కుమార్ మృదు మధురంగా ఆలపించి భక్తులను తన్మయులను చేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలూరు కుమార ఆత్రేయ, తదితరులు గాయకుడు వినోద్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా 22వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు హనుమత్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం 6.30 లకు భక్తులచే విష్ణు సహస్ర నామ పారాయణ జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.



# టీడీపీ నేతకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 21)

మండలంలోని కరేడు పంచాయితీ టెంకాయచెట్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కారుమంచి పెనుగొండయ్య తీవ్ర అనారోగ్యంతో ఒంగోలులోని ఆస్టర్ రమేష్ (సంఘమిత్ర) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పెనుగొండయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై కుటుంబ సభ్యులు, డాక్టర్లతో మాట్లాడారు. పెనుగొండయ్య త్వరగా కోలుకుని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు వాయిల బాలమురళి, కోమట్ల వెంకట రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కొలతల ప్రకారం పని చేయాలి







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 21)

మండలంలోని ఉలవపాడు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న విబిజీరాంజీ పనులను మంగళవారం టెక్నికల్ అసిస్టెంట్ పరిశీలించడం జరిగింది. వీబిజీరాంజీ పథకం నందు వచ్చిన నూతన విధానాలను శ్రామికులకు వివరించడం జరిగింది. కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 312 తక్కువ కాకుండా పడతాయని వివరించారు. కొలతలకు మార్కింగ్ ద్వారా శ్రామికులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా రైతులు, సన్నకారు రైతులు 2.5 ఎకరాల నుండి 5 ఎకరాల లోపు ఉన్న రైతులు పండ్ల తోటల పెంపకం నకు అర్జీలు పెట్టుకోమని తెలియజేశారు. పండ్ల తోటల పెంపకంనకు కావలసిన వివరములు. జాబ్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, వన్‌బి అడంగల్, పాన్‌కార్డు, అకౌంట్ నెంబర్ పై వివరములు ఇచ్చిన రైతులకు పండ్ల తోటల పెంపకం నకు మంజూరు చేయటం జరుగుతుంది. పండ్ల తోటల పెంపకం వల్ల రైతులకు స్థిర ఆదాయం కలుగుతుంది. తద్వారా కుటుంబాలు బాగుపడతాయని తెలియజేశారు. ఈ సమాచారాన్ని జిల్లా ప్రాజెక్టు, జిల్లా నీటి యజమాన్యుల సంఘం ఒంగోలు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేష్, ఏపీవో ఎస్‌కే అబ్దుల్లా, టిఏ చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, మేటు చెంచయ్య, శ్రామికులు పాల్గొన్నారు.

# ఆయుష్ సెల్ జిల్లా నోడల్ అధికారిగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ నియమకం

**ఆటిజం ప్లస్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి**




(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 21)

బాపట్ల జిల్లా స్వర్ణ భవిత (ఆర్టిజం ప్లస్ సెంటర్ )లోని ఆయుష్ సెల్ కు జిల్లా నోడల్ అధికారిగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ నియమకం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తనను ఆయుష్ సెల్ కు జిల్లా నోడల్ అధికారిగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నియమకం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే ఈ ఆటిజం ప్లస్ సెంటర్ నందు అన్ని రకాల జిల్లా సేవలతో పాటు, ప్రత్యేకమైన ఆయుష్ ఆటిజం చికిత్స విధానాలు అందుబాటులో ఉంటాయని, కావున ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆటిజంతో బాధపడుతున్న తమ పిల్లలను ఈ బడిలో చేర్పించి, వారి ఆరోగ్యాభివృద్ధికి ముందడుగు వేయాలని కోరారు.

# తల్లిదండ్రుల చరవాణిలో లీప్ యాప్ డౌన్లోడ్ చేయించాలి

## మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### ఎంఈవో అబ్దుల్ సత్తార్







**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 21)**

పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో లీప్ యాప్ డౌన్లోడ్ చేసి లాగిన్ అయ్యేలా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) అబ్దుల్ సత్తార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి ప్రాథమిక తరగతుల విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరీక్షించి అభ్యసన సామర్థ్యాల పై ఆరా తీశారు. విద్యార్థులు అభ్యసనంపై చూపుతున్న ఆసక్తి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంఈవో, జూలై 24న జరిగే మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల అభ్యసన పురోగతి, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లాజూగ్రా యాప్ డౌన్‌లోడ్ చేయించి, వారి పేరుతో విజయవంతంగా లాగిన్ అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,సదరు ప్రక్రియలో తల్లికి వందనం నగదు జమ వివరాలను పరిశీలించవచ్చని చెప్పారు. లాగిన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించిన ఎంఈవో, ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన విద్యా సహకారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ, పాఠశాల వాతావరణంపై సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ వంట సిబ్బందిని అభినందించారు. ప్రతి రోజు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని ప్రతి పాఠశాలలో అలంకరణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రదర్శనలు, తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలతో పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

# లీప్ యాప్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ





**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 21)**

విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన లీప్ యాప్ ద్వారా పిల్లల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుని, వారిని మరింత ప్రోత్సహించాలని మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు. మంగళవారం కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ, తల్లిదండ్రులకు లీప్ యాప్ వినియోగంపై ప్రత్యక్షంగా వివరించారు. యాప్‌ను మొబైల్‌లో ఎలా ఉపయోగించాలి, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి, పరీక్షల ఫలితాలు, ఉపాధ్యాయుల సూచనలు వంటి వివరాలను ఎలా పరిశీలించాలో ప్రదర్శించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలో నేర్చుకునే అంశాలను తల్లిదండ్రులు కూడా యాప్ ద్వారా తెలుసుకుంటే పిల్లల చదువుపై మరింత శ్రద్ధ చూపే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి వద్ద చదువుకు అనుకూల వాతావరణం కల్పించడం, ప్రతిరోజూ వారి పురోగతిని పరిశీలించడం ద్వారా మెరుగైన విద్యా ఫలితాలు సాధించవచ్చని సూచించారు. లీప్ యాప్ ప్రభుత్వం రూపొందించిన పారదర్శక విద్యా వ్యవస్థలో ఒక ముఖ్యమైన సాధనమని, విద్యార్థి విద్యా ప్రగతిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఒకే వేదికపై సమన్వయంతో పనిచేయడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా ఉపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన ఎంఈఓ విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందిస్తూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్టడీ అవర్స్‌తో విద్యార్థులకు బహుళ ప్రయోజనం

## ఎంఈఓ అబ్దుల్ సత్తార్



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 21)**

విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో స్టడీ అవర్స్ కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక అధ్యయన తరగతులను ఎంఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతున్న తీరును, ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని పరిశీలిస్తూ, పలు తరగతుల విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి కనీస అభ్యసన స్థాయిలు, పాఠ్యాంశాలపై అవగాహన, పరీక్షల సన్నద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిత్యం స్టడీ అవర్స్‌ను క్రమశిక్షణతో వినియోగించుకుంటే పాఠాల పై పట్టు సాధించడంతో పాటు, సందేహాలను తక్షణ నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. పదో తరగతి విద్యార్థులు ప్రతి నిమిషాన్ని విలువైనదిగా భావించి, సమయపాలనతో చదివితే వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా బోధన కొనసాగించాలని ఎంఈఓ సూచించారు. విద్యార్థుల్లో చదువు పై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రోత్సహించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాలలో నెలకొన్న విద్యా వాతావరణం, విద్యార్థులు ఏకాగ్రతతో అధ్యయనం చేస్తున్న తీరు పట్ల ఎంఈఓ సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే పాఠశాలకు మంచి ఫలితాలు తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఆర్అండ్‌బీ రోడ్లకు నిధులు

## ఎండీఆర్ రహదారుల నిర్వహణకు రూ.22.50 లక్షలు

## రాష్ట్ర రహదారులకు మరో రూ.46.08 లక్షలు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 21)**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో పర్చూరు నియోజకవర్గ పరిధిలోని ఆర్అండ్‌బీ రహదారుల నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బాపట్ల ఆర్అండ్‌బీ డివిజన్ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఎండీఆర్ (మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్) వార్షిక నిర్వహణ పనుల కోసం రూ.22.50 లక్షలు కేటాయించారు. ఇందులో భాగంగా ఇంకొల్లు పరిధిలోని రహదారుల నిర్వహణకు ప్యాకేజీ-8 కింద రూ.11 లక్షలు, పర్చూరు పరిధిలో ప్యాకేజీ-9 కింద రూ.6 లక్షలు, మార్టూరు మండల పరిధిలో ప్యాకేజీ-13 కింద రూ.5.50 లక్షలు మంజూరయ్యాయి. వర్షాకాలంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులు వినియోగించనున్నారు. అదేవిధంగా, ఇంకొల్లు, పర్చూరు, మార్టూరు ఆర్అండ్‌బీ సెక్షన్ల పరిధిలోని రాష్ట్ర రహదారుల (స్టేట్ హైవే ప్యాకేజీలు) నిర్వహణ పనులకు మరో రూ.46.08 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో ఇంకొల్లు సెక్షన్‌కు రూ.27.39 లక్షలు, పర్చూరు సెక్షన్‌కు రూ.10.70 లక్షలు, మార్టూరు సెక్షన్‌కు రూ.7.99 లక్షలు కేటాయించారు. రహదారుల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ప్రయాణ సౌలభ్యం పెరగనుంది.

# పమిడిపాడు ప్రగతి హైస్కూల్ విద్యార్థినులకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జులై 21)**

పమిడిపాడు గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌లో పదో తరగతిలో మండలస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థినులకు మంగళవారం ఘనంగా సత్కారం నిర్వహించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా షైనింగ్ స్టార్ విన్నర్స్ అవార్డ్స్ అందుకున్న ఆరికట్ల నాగసాయి సుజిత, పల్లెర్ల కావ్య, పాలపర్తి సౌమ్యకృప, చావ రోజిలిలను పాఠశాల కరస్పాండెంట్ వీరయ్య, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అభినందించి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని, బట్టీ విధానానికి తావు లేదన్నారు. విద్యతో పాటు క్రీడలు, డిబేట్లు, వ్యాసరచన, పోటీ పరీక్షలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల మార్కులకే పరిమితం కాకుండా వారిలోని సహజ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తమ పాఠశాల విద్యార్థులు రాసిన కథలు, పద్యాలు పలు పత్రికల్లో ప్రచురితమై ప్రశంసలు పొందడం ఆనందకరమని పేర్కొన్నారు.

# కొలుపులు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, ఎమ్మెల్సీ కంచర్ల





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 21)**

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో దివివారిపాలెంలో మంగళవారం మధ్యాహ్నం నల్లూరి, నర్రా, కోడెల వారి దేవరకొలుపులు కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. దేవరకు పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఏపీఈడబ్ల్యుఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, వార్డు టీడీపీ అధ్యక్షుడు చుండూరి మాల్యాద్రి, ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వాహకులు విజయ్ శ్రీనివాస్, గ్రామ నాయకులు నల్లూరి యలమంద, రమేష్, సుబ్బారావు, మాధవరావు, పాతూరి మాలకొండయ్య, చుండూరి మాల్యాద్రి, కామణి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా చదువుకుని వైద్య రంగంలో రాణించాలి

## జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)**

ఉన్నతంగా చదువుకుని వైద్య రంగంలో రాణించి ఈ ప్రాంతానిక, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుక అన్నారు. ఖాతీయ స్థాయిలో నిర్వహించి ఇటీవల విడుదల చేసిన నీట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఒంగోలు భాగ్యనగర్ నారాయణ క్యాంపస్, విద్యార్థిని భువనశ్రీ ని ప్రకాశం జిల్లా, డిఇఓ రేణుక అభినందించారు. డి. ఈ. ఓ. కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో విద్యార్థిని భువనశ్రీ కి పుష్ప గుచ్ఛమ్ అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయి స్థాయిలో 946 సాధించినందుకు ప్రతేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ నారాయణ క్యాంపస్ ప్రిన్సిపాల్ నిరూప్, క్లస్టర్ ప్రిన్సిపల్ వేదవతి, తండ్రి వెంకటేష్‌లు పాల్గొనారు.

## డిప్యూటీ ఈఓ గా సంజీవి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 21)

కనిగిరి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారిగా జి సంజీవిని నియమిస్తూ మంగళవారం మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పడిన తర్వాత డిప్యూటీ ఈఓ పోస్టు ఖాళీగా ఉండి ఉన్నత పాఠశాలల పనితీరును మార్కాపురం డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పర్యవేక్షిస్తున్నారు. దీంతో ఉన్నత పాఠశాలల విద్యా ప్రమాణాలు ఇంకా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పీసీపల్లి ఎంఈఓ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సంజీవిని డివిజన్ విద్యాధికారిగా నియమించారు. కనిగిరి ప్రాంతంలో విద్యాశాఖలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్న సంజీవికి విద్యాశాఖ ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారులు కనిగిరి ప్రాంతానికి ఎవరు వస్తున్నా సంజీవికి సమాచారం ఇచ్చే వారు. విద్యాశాఖలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, ఉపాధ్యాయులందరితో పరిచయాలు ఉండి విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించే సంజీవికి ఇన్‌ఛార్జి డివిజన్ విద్యాధికారిగా నియమించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సైతం ఉన్నతాధికారులకు సూచించారు. ఆ మేరకు ఆయనను డిప్యూటీ ఈఓగా నియమించారు. ఆయన నియామకం పట్ల ఎంఈఓల సంఘ నాయకులు దేవిరెడ్డి రామిరెడ్డి, మార్కాపురం జిల్లా పరీక్షల సహాయకులు రాజాల కొండారెడ్డి, ఎంఈఓలు ఆర్ శ్రీనివాసరావు, ప్రసాదరావు, రమణయ్య, పెద్దిరాజు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చూడడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 21)

అంటువ్యాధులు ప్రబలకుండా చూడడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు హెచ్చరించారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన వ్యాధులపై జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. డయేరియా, వైరల్ ఫీవర్, ఫుడ్ పాయిజన్ వంటి కేసులు వెలుగుచూస్తున్న తీరుపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఏటా ఈ కేసులు క్రమంగా తగ్గాలని స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించాలని చెప్పారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లలోని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆహార పరిశుభ్రత, తాగునీటి నాణ్యత, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, డీఈవో రేణుక, డిపిఓ అనుపమ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, అన్ని మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు డీఎస్పీకి అభినందనలు




(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 21)

కర్నూలు డీఎస్పీ రాఘవేంద్రరావుని మంగళవారం తన కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ, కంబాలదిన్నె టిడిపి నాయకులు గోళ్ళ వీరాంజనేయులు, మాజీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, ఐటీడీపీ పట్టణ అధ్యక్షులు పత్తు మస్తాన్, 272 బూత్ ఇంచార్జ్ షేక్ చిన్న హజరత్, టిడిపి నాయకులు వాయినేని రాఘవలు, తదితరులున్నారు.

# ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కృషి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 21)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళవారం ప్రజల నుండి 86 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొంటూ, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూనే, రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కారమయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, ప్రతి వినతిపత్రంపై సానుకూల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.





# ఆటిజం వ్యాధి పిల్లలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 21)

బాపట్ల జిల్లాలోని స్వర్ణ భవిత (ఆటిజం ప్లస్) సెంటర్ నందు మంగళవారం ఉదయం జరిగిన యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఆటిజం సెంటర్ ఆయుష్ సెల్ నోడల్ అధికారిగా నియమితులైన ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయుష్ ద్వారా ఆటిజం పిల్లలకు అందించగల సేవలను గూర్చి, అలాగే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ప్రణాళికలను గూర్చి, అలాగే ఈ సెంటర్ యొక్క విశిష్ట సేవలను గూర్చి జిల్లాలోని ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందించాలని, అలాగే జిల్లాలోని ప్రతి గవర్నమెంటు ఆఫీస్ వద్ద ఒక రోజు ఆటిజం అవగాహన కార్యక్రమం చేపట్టడం ద్వారా ప్రజలకు ఈ సెంటర్ ద్వారా అందిస్తున్నటువంటి సేవలను గూర్చి విస్తృత ప్రచారం చేయగలమని, తద్వారా ఆటిజం వ్యాధితో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ సేవలను చేరువ చేసే అవకాశం లభిస్తుందని, అంతేకాకుండా పిల్లల భవిష్యత్తును గూర్చి ఏం చేయాలో తెలీక సతమతమవుతున్న తల్లిదండ్రులకు ఊరటనందించవచ్చునని గౌరవ జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ మరియు జిల్లా అధికారులతో కలిసి ఆటిజం ప్లస్ సెంటర్లోని వివిధ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో విజయమ్మ, డిసిహెచ్ఎస్ పద్మావతి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## కమలాపురం రైల్వే స్టేషన్‌లో కోవిడ్‌కు ముందు ఉన్న రైలు స్టాపింగ్‌ల పునరుద్ధరణకు కృషి చేస్తా

### ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 21)

కమలాపురం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 19వ వార్షికోత్సవ వేడుకల్లో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతరం కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోవిడ్‌కు ముందు కమలాపురం రైల్వే స్టేషన్‌లో ఉన్న అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్‌లను తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ప్రజల డిమాండ్లను మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కోవిడ్‌కు ముందు ఉన్న రైలు స్టాపింగ్‌ల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రజల ఆకాంక్ష మేరకు మరోసారి ఈ సమస్యను బలంగా ప్రస్తావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. రైలు స్టాపింగ్‌లు పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే స్థాయిలో పోరాటం చేస్తానని తెలిపారు. అవసరం ఏర్పడితే ప్రజలతో కలిసి రైల్ రోకో కార్యక్రమంలో కూడా పాల్గొనడానికి వెనుకాడనని సాధన కమిటీకి ప్రత్యేక హామీ ఇచ్చారు. "చిత్తశుద్ధితో పనిచేసి కమలాపురం ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు నా వంతు కృషి చేస్తాను. మీ అందరికీ నా పూర్తి సహకారం ఉంటుందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 21)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి మార్కాపురం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా భూపతిపల్లి, బొందలపాడు, రాయవరం, గోగులదిన్నె గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి పొందిన వారిలో రాయవరం గ్రామం నుండి అమ్మిక వీరాస్వామికి రూ.45,786, తమ్మిశెట్టి రామ్మోహన్‌కి రూ.41,269, బొడిచర్ల గ్రామం నుండి దూదేకుల ఖాసీం సాహెబ్‌కి రూ.45,300 వెరసి మొత్తం రూ.1,32,355ల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు చెప్పుకుంటే.... సమస్య తీరినట్టే...!






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 21)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తన కార్యాలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం అర్జీదారులతో కిటకిటలాడుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు అర్జీలరూపంలో తమ సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించుకుంటున్నారు. రెవిన్యూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, గ్రామాలలో మౌలిక వసతులు, ఇంకా పలు సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేని కలుస్తున్నారు. గ్రామాల్లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ అధికారులకు వెంటనే ఫోన్ చేసి అభివృద్ధిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశిస్తున్నారు. అలాగే రికార్డుల పరంగా ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపైనా యంత్రాంగానికి సూచనలు చేస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో అడ్డంకిగా మారుతున్న టెక్నికల్ కష్టాలు కూడా వెంటనే తీరుతున్నాయి. ముందు తాము చెప్పిన సమస్యను సావధానంగా వినడం, పూర్తి వివరాలు తెలుసుకోవడం, తద్వారా సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు చొరవ తీసుకుంటున్న విధానం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నిర్లక్ష్యం వహించే అధికారులను హెచ్చరిస్తూ మరోవైపు సామాన్య ప్రజల ఇబ్బందులు తొలిగేలా యంత్రాంగాన్ని నడిపిస్తున్న తీరుపట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత పాలకుల ఆలోచనలు, పరిపాలనకు భిన్నంగా ప్రతి ఒక్కరితో నేరుగా మాట్లాడి సాధక బాధలు తెలుసుకోవడం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి అలవాటుగా మారింది. దీంతో అర్జీతో ఆఫీసుకు వెళ్లిన ప్రతి ఒక్కరూ పూర్తి సంతృప్తితో తిరిగి వెళుతున్నారు. ఏ సమస్య అయినా సరే ఎమ్మెల్యేకి చెప్పుకుంటే తప్పక పరిష్కారం అవుతుందన్న నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతుండడం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిత్తశుద్ధి, అంకితభావానికి నిదర్శనంగా చర్చ నడుస్తోంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com